# అడవి

మా హనుమంతరావు



అదొక అడవి. అందమైన అడవి. అందులో బంగారు వర్ణపు జింక చెంగు చెంగున గెంతులేస్తూ అడవినంతా కలయజూస్తున్నది. ఆకుపచ్చని పచ్చికమీద మంచు సూర్యుని కాంతిలో మెరుస్తున్నది. ఆకాశాన్ని అందుకునే వృక్షాలూ, ఏపుగా పెరిగిన చెట్లు, గుబుర్లు, అల్లిబిల్లిగా అల్లుకున్న లతల్ని తప్పించుకుంటూ ఆనందంతో పరవశించిపోతూ, జుల్లి లేడి కొలను చెంతచేరింది. నీటిలో ఆకాశపు నీలిమేఘాల నీడలూ ఆకుపచ్చని చెట్ల నీడలూ, చూస్తూ పరవశించి పోతున్నది. నిశ్చలమైన ఆ నీటిలోని అందమైన చిత్రం ఎవరో రాయివేసినట్లు చెదిరింది. ఉలిక్కిపడి కళ్ళు విస్ఫారితం చేసింది లేడి. ఆకలిగొన్న పులి ఆవురావురుమంటూ వస్తున్నది ఒకవైపునుండి. గాండ్రిస్తూ వస్తున్నది సింహం యింకో వైపునుండి. దూరంగా కొండచిలవ బుసలు వినబడుతున్నాయి.

* * *

భీతిపొందిన హరిణనేత్రాలతో చూసింది చుక్కమ్మ. రంగారావుచేతిలో సిగరెట్ వెలుగుతోంది. అతని గొలుసు కట్టు స్నేహితులు చప్పట్లు చరుస్తున్నారు. సముద్ర కెరటాల్లా వాళ్ళు వస్తున్నారు. అది అడవికాదు. అడవిని నాశనంచేసి నిర్మించిన నగరమది. నాగరికతకు కేంద్రమైన ఆ అందమైన నగరంలో దేవునిపేరిట జరిగే ఉత్సవాలు తిరునాళ్ళు, కోలహలం, అంతా సందడి. కొంపలు మునిగిపోతున్నట్లు ఒకరి వొకరు తోసుకుంటూ పరుగెడుతున్నారు నడుస్తున్నారు రంగు రంగు దీపాల వెలుగులు. రకరకాలమనుష్యులు చుక్కలాంటి అందమైన లేడులు (లేడీస్) పెద్ద పెద్ద కళ్ళతో చూస్తున్నారు. వస్తువుల్ని. వింతల్ని. వేడుకల్ని. రంగారావు లాంటి వన్య మృగాలు, క్రూర మృగాలు, ఈ లేడిలను వేటాడుతున్నారు. వినోదిస్తున్నారు. 'ఇక్కడ వేటాడరాదు' అని బోర్డులు తగిలించినట్లు అక్కడక్కడ ఎర్రటోపీల పోలీసులు.

రంగారావు అతని బృందం చుక్కమ్మ దగ్గరికి రాసాగారు. చుక్కమ్మ చురుగ్గా ఇనుప టోపీలు ధరించిన పోలీసుల వెనుక

మున్నె మిఠాయి అంగడిదగ్గరికి చేరింది. సముద్ర కెరటాలు పెద్ద కొండరాయిని ఢీకొని చిన్నాభిన్నమైనట్లు, రంగారావు అండ్ కో ఇనుప టోపీలను చూసి చెదిరిపోయాడు.

* * *

రంగారావు చేష్టలకి బెదిరిపోతూ, తన చేతిని నెమ్మదిగా అతని చేతుల నుండి తొలగిస్తూ అంది చుక్కమ్మ. 'ఇది అయ్యేపనికాదు చినబాబూ.'

'అయితే వాడ్ని ... ఆ డాఫర్ని పెంటయ్యని పెండ్లిచేసుకుంటావా?' రంగారావు సిగరెట్ వెలిగించాడు చుక్కమ్మ దగ్గర సమాధానం సిద్ధంగాలేదు.

'నీకేం భయంలేదు చుక్కా నేనున్నాను రేపు సరిగ్గా ఉదయం మా రూం దగ్గరికి రా పట్నంలో మా రూం తెలుసుగా' పొగ విలాసంగా వదిలాడు.

సాలోచనగా అంది చుక్కమ్మ 'అది కాదు చినబాబు.'

'ఏదికాదు...యిప్పుడు నేను చుక్కని పెండ్లిచేసుకుంటానని యింట్లో చెబితే ఎవరూ ఒప్పుకోరు. పెండ్లయిన తరువాత తెలిస్తే ఏం చేస్తారు? చచ్చినట్లు ఒప్పుకుంటారు.'

'నా కెందుకో భయంగావుంది'

'నీకేం భయంలేదు. రేపు తప్పకుండా మా రూం దగ్గరికి రా... సరేనా' ఆమె కళ్లల్లోకి చూశాడు రంగారావు.

'అయితే మా నూకాలమ్మకి చెప్పి రేపు వస్తాను—' అంది అమాయకంగా చుక్కమ్మ.

'నూకాలమ్మకేనా... మన పల్లెంతా చెప్పి రాకూడదూ— పిచ్చిమొద్దా ఎవరికీ తెలీకుండా రావాలి. రహస్యంగా రావాలి తెలిసిందా?'

'అయితే మనం తిరిగి ఎప్పుడు వద్దాం?'

'పెండ్లి బట్టలతో — ఊరి వాళ్లని ఆశ్చర్య పరచాలి' మాటల్ని ఎక్కడికక్కడ తుంచి వేస్తున్నాడు.

అతను భయపడుతున్నాడు.

'ఏదీ క్రొత్త కాపురం సినిమా లాగనా.'

'అవునవును ... ఎవరో వస్తున్నట్లున్నారు' అంటూ ఇంగ్లీషు పేపరు మొహానికి అడ్డం పెట్టుకున్నాడు తలవంచి గదిని చిమ్ముతున్నది చుక్కమ్మ.

'చినబాబుగారూ—' అంటూ వచ్చింది నూకాలమ్మ.

'ఏమిటన్నట్లు—' నూకాలమ్మకేసి చూశాడు రంగారావు.

'వచ్చే సోమవారం చుక్కమ్మ పెండ్లి'

'చుక్కమ్మ పెండ్లా...అందుకే అంత హుషారుగా వుంది—' కృత్రిమ మందహాసం చేశాడు.

'అవును బాబు ... పెంటయ్యనిచ్చి పెండ్లి చేస్తున్నాం. మీరు తప్పకుండా రావాలి'

'తప్పకుండా వస్తాను' అంటూ చుక్కమ్మకేసి తిరిగి 'చుక్కా ... యిటు రా' అని పిలిచాడు.

నెమ్మదిగా అతనిని సమీపించింది చుక్కమ్మ.

'ఈ పదిరూపాయలతో నీ యిష్టం వచ్చినది కొనుక్కో' అంటూ పది రూపాయలనోటు చుక్కమ్మకిచ్చాడు. వణికే చేతులతో అందుకుంటూ మౌనంగా అతని కళ్లల్లోకి చూసింది. రంగారావు కళ్లు ఏదో ఆజ్ఞాపిస్తున్నాయి. అంగీకార సూచనగా తల ఊపింది.

* * *

చుక్కమ్మ తప్పకుండా వస్తుందని ముందుగానే తన రూం మేట్స్‌కి డబ్బులిచ్చి మార్నింగ్ షోకి పంపించాడు. తనకి తల నొప్పిగా వుందని పడుకున్నాడు విశ్వవిద్యాలయాల మహారాజ పోషకుడయిన రంగారావు.

వెర్రిబాగుల చుక్కమ్మ అమాయకంగా రంగారావు గదిలోకి వచ్చింది పల్లె నుంచి. ఆమెను చూడగానే—

'రా...రా...నీ కోసమే చూస్తున్నాను' అంటూ గదిలోకి ఆహ్వానించాడు రంగారావు.

భయపడుతూ గదిలోకి వచ్చింది చుక్కమ్మ.

నడుముచుట్టలో జాగ్రత్తగా దాచిన నాలుగు చక్రకేళీలూ, పకోడీల పొట్లం ఆమె తీస్తూ 'బాగా అలిసిపోయినట్లున్నావు...తిను—' అన్నాడు.

'ఇప్పుడెందుకు చినబాబూ.'

'కుర్చీలో కూచో—' అంటూ ఆమె భుజం నెమ్మదిగా తాకి తాకనంత పని చేశాడు.

కరంట్ షాకు తగిలినట్లు బాధపడింది చుక్కమ్మ.

'అన్యాయం గురో...అన్యాయంగురో' అని కేకలు వినబడగానే ఉలిక్కిపడ్డాడు రంగారావు. రూం తలుపులు వేయనందుకు తనలోనే తనని నిందించుకుంటూ రెండు అంగల్లో గది బయటకు వచ్చి తలుపు వేసి వరండాలో నించున్న తన రూం మేట్ నీలకంఠం నోరు మూశాడు. కాని ఆ కంచుకంఠం మ్రోగుతూనే వుంది.

'ఇది అన్యాయం గురూ...చాలా అన్యాయం...ఈ రూంలో గత ఆరు సంవత్సరాలనుండి పంచపాండవుల్లా మనం ఐదుగురం వుంటున్నాం...మన దగ్గర రహస్యాలు లేవు.'

'అబ్బా ఆపరా నీ సొది...' అన్నాడు రంగారావు విసుగ్గా.

'పరీక్ష హాల్లో కాపీ బయట నుండి వస్తే మనం అయిదుగురం కాపీ కాస్తాం. యింకెవరికీ యిచ్చేవాళ్లం కాదు ఇప్పుడు...యిప్పుడు—'

నీలకంఠం ఆయాసపడుతున్నాడు.

'హాల్లో క్రొత్త స్వీపరా. స్వీట్... వెరీ స్వీట్ ... అందుకా స్వామి స్వంత ఖర్చులతో సినిమాకి పంపించావు...' అంటూ కిటికీలోంచి చుక్కని చూస్తూ కళ్లజోడు సవరించుకున్నాడు ఆచారి.

'అరేయ్...అరేయ్...యిటు రారా... అది అసలే బెదిరిపోతున్నది.' రంగారావు అన్నాడు నెమ్మదిగా.

'బెదిరినప్పుడే మా దాని...బిత్తర చూపులు చూడాలి'

ఆచారి రాగ తాళయుక్తంగా రంగారావు దగ్గరికి వచ్చాడు.

'పిట్ట ఎక్కడిది గురూ—'

'ఈ రోజు కరంట్ లేకపోవడంకూడా మన అదృష్టమే.'

'అరేయ్...ఏమిట్రా గోల...నెమ్మదిగా మాట్లాడండి.'

'అప్పుడే ఏమయింది? సోముడూ భీమయ్య రానీ.'

'ఎంత గురూ...' నీలకంఠం ప్రశ్న

'నెమ్మదిగా మాట్లాడు గురూ.. మా పనిమనిషిలే—రేపు తిరునాళ్లగాం..

వచ్చింది...' రంగారావు అన్నాడు నమ్మ్మకంగా.

'అయితే రెండు రోజులు యిక్కడే వుంటుందా?' ఆచారి ఆశ.

'ఉండు గురూ...అసలింతవరకు దారిలోకి తీసుకురావడమే కష్టంగా వుంది.'

'మా సంగతి మరువకు గురూ.'

'రెమ్మ...పక్వాని కొచ్చిన పండు...' ఆచారి నోరు చప్పరిస్తున్నాడు.

* * *

విరక్తియ్యే వినసాగింది చుక్కమ్మ. ఆమె తన పదిహేడు సంవత్సరాల జీవితంలో మొదటిసారిగా కంటతడిపెట్టింది. తల్లిదండ్రు లెవరో తెలీని చుక్కమ్మ, నూకాలమ్మ నీడలో నవ్వుతూ, అందరినీ తన అమాయకత్వంతో ఆకర్షించి ఆనందంగా బతికింది. బాధా, దుఃఖం యెలా వుంటాయో తెలీదు. నూకాలమ్మ ఆ పల్లెటూరిలో నలుగురి యిళ్లల్లో పని చేసేది. చుక్కని కూడా తన వెంట తీసుకుని వెళ్లేది. రంగరావు తండ్రిగారు పెద్ద మోతుబరి రైతు ఆ పల్లెలో. వాళ్లింట్లోనే పని ఎక్కువగా వుండేది. రంగారావుకన్నా చుక్కమ్మ పది సంవత్సరాలు చిన్న. రంగారావు చుక్కకి బొమ్మల పుస్తకాలు చూపించేవాడు. చదువు నేర్పాడు. అతను హైస్కూలు చదువుని పది సంవత్సరాలు పోషించాడు. చుక్కకి మొదటినుండి రంగారావంటే అభిమానం, ప్రేమ.

రంగారావు పి. యు. సి. చదువు నిమిత్తం పట్నం వచ్చి నాలుగు సంవత్సరాలైనా డిగ్రీ క్లాసులోకి అడుగు పెట్టలేకపోయాడు. అందుకు కారణం లేకపోలేదు. పట్నవాస జీవితం అతనిని పూర్తిగా చెడగొట్టింది. అందుకే అతను అమాయకురాలైన చుక్కమ్మని వంచించాలని పట్నం రప్పించాడు అతను ప్రేమించడం లేదు. కామిస్తున్నాడు.

అతనిని అమితంగా ప్రేమిస్తున్న చుక్కమ్మ. ఎవరికీ చెప్పకుండా వచ్చేసింది. పెంటయ్య తనని ప్రేమిస్తున్నాడని తెలుసు. పొలం పనులు చేసుకునే పెంటయ్యని తన మనసులో నిలుపుకోలేకపోయింది. రంగారావు మాటలూ, వాన కాలం చదువు ఆమెని మోసగించాయి. కింకర్తవ్య మూఢనిలా నించుంది చుక్కమ్మ.

రంగారావు గది తలుపులు తెరిచి లోపలికి వచ్చాడు. గదిలో నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. సిగరెట్ వెలిగించాడు. ఉలిక్కిపడింది చుక్కమ్మ.

'వెళదామా చినబాబూ' అందామె హీనస్వరంతో

'ఎక్కడకి ?' అతని కంఠంలో హేళన !

'పెండ్లి ఆఫీస్‌కి వెళ్దామన్నావుగా?'

'రేపు వెళదాం...వెక్కిరకేళీలు తీసుకోలేదేం ?'

'మరి యివాళే ఎందుకు రమ్మన్నావు.'

'ఎందుకా ... ఎందుకా...' అంటూ రెండుక్షణాలు తటపటాయించి తన రెండు చేతులతో ఆమెని బంధించాలని ముందుకి వచ్చాడు.

మెరుపులా తప్పుకుని 'చినబాబూ' అని అరిచింది.'

'అరుస్తావెందుకు?' అంటూ ఆకలిగొన్న పులిలా ఆమె మొహాన్ని చుంబించబోయాడు.

రంగారావు చెంప ఛెళ్లుమంది. చుక్కమ్మ శివమెత్తినట్లు ఊగిపోతున్నది. అతనిలో పురుషత్వం విజృంభించింది. చుక్కమ్మ ముందుకి వెళ్లలేకపోయింది, గది గుమ్మందగ్గర గోడలా దుష్ట చతుష్టయం.

* * *


దేవుని రథం కదిలింది. తన ఉనికిని మైమరిచి పోయి భక్తి భావంతో చూస్తున్నది చుక్కమ్మ. అమ్మవారిలో అందం స్వామి వారిలో కాంతి, దైవత్వం ప్రశాంతం! వెల్లువలా మనుష్యులు. తోసుకుంటున్నారు.

'ఛీ ముసలిపీనుగా...' అంటూ మోచేతితో, తనని రాచుకునిపోతున్న రామలింగయ్యగారి పొట్టలో పొడిచింది చుక్కమ్మ. ఆయన నోటిలోని బీడి క్రిందపడింది. తేలుకుట్టిన దొంగలా జనంలో కలిసిపోయారు. కాని ఆయన ఆలోచనలు చుక్కమ్మ మీదే వున్నాయి.

* * *

'ఛీ...ఛీ...పిదపకాలం పాడు బుద్ధులు. వెధవలోకం...అక్కాచెల్లెలూ, అమ్మా, వదినా...చిన్నా పెద్దా తారతమ్యంలేదు—' అంటూ అంగవస్త్రం ధరించి బావి దగ్గరికి వెళ్లారు రామలింగయ్యగారు. వీధి అరుగుదగ్గర నించుంది చుక్కమ్మ.

'ఈ అన్నంతిను...ఎప్పుడు తిన్నావో ఏమో...' అంది రామలింగయ్యగారి భార్య పార్వతమ్మ. కాని చుక్కమ్మకి అన్నం సయించడంలేదు. అలాగే బాదంచెట్టు నీడలో అన్నం కెలుకుతున్నది. ఆమె ఆలోచనలన్నీ పల్లెమీదే వున్నాయి. గత



గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి వివరాలకు:

Western India Co., (V.N.)
P.O. Katri Sarai (Gaya)

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలపాశ
బిడ్డలకు
సుదికరమైన టానిక్కు
1898నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100, జి. ఎన్. రోడ్ మదరాసు 17

తెల్లవెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టం లేదు. కానీ మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-

Western India Co., (S N.)
P. O. Katri Sarai (Gaya)

# అడవి

రాత్రి మాకాలమ్మ అన్నం పెడుతూ 'ఏమిటే అసలు అన్నంతినడం తగ్గిస్తున్నావు...పెళ్ళి దగ్గర పడుతున్న కొద్దీ' అంటూ కొసరికొసరి వడ్డించింది. పాపం ఆమెకి తెలీదు తాను రంగారావు గురించి పగటికలలు కంటున్నానని.

పార్వతమ్మ ఏదో అడుగుతోంది. చుక్కమ్మ ఉదాసీనంగా ఆమె కళ్ళల్లోకి చూసింది.

'ఎందుకే అలా చూస్తావు...అసలు యింటిదగ్గరనుండి ఎందుకు పారిపోయి వచ్చావు?'

'నా కెవరూ లేరమ్మగారు...ఒకఫకీరు నన్ను పెండ్లి చేసుకోవాలని ప్రయత్నిస్తే పారిపోయి వచ్చాను—' దుఃఖం పెల్లుబుకిరాగా చీర కొంగుతో కన్నీరు తుడుచుకుంది.

'ఆ వెధవలు అయిదుగురు కలిసి... ఆ దొంగవెధవలు...ఆ సమయానికి అద్దె వసూలుకోసం నేను వెళ్ళకపోతే అన్యాయంగా ఈ అమ్మి జీవితం నాశనమైపోయేది.' రామలింగయ్యగారు స్నానానంతరం వొళ్ళు తుడుచుకున్నారు.

'నువ్వసలు వాళ్ళ రూంలోకి ఎందుకెళ్ళావే?' పార్వతమ్మ మాటలు సాగతీస్తూ ఆరాలు తీస్తున్నది.

'ఏం లేదమ్మగారు...పనిమనిషి కావాలన్నారు...గదిలోపలికిరమ్మని...గది చిమ్మాలని—దొంగ వెధవలు. ఆ క్షణానికి బాబుగారు రాకపోతే—' కళ్ళు తుడుచుకుంది.

'అయితే యిప్పుడేమి చేద్దామనుకుంటున్నావ్?'

పల్లెకి తిరిగి వెళ్ళాలంటే అభిమానం అడ్డువస్తున్నది.

పట్నంలో ఎలా బ్రతకాలో ఆమెకి అగమ్య గోచరంగా వుంది.

'దిక్కులేనిది. దాన్నడుగుతే అదేం చెబుతుంది...

రేపు మన కంపెనీలో కూలి పని యిప్పిస్తాను ... మనింట్లోనే పడివుంటుంది. ఆరుగురు పిల్లలతో యింట్లో పనులు చేసుకోలేక పోతున్నానన్నావుగా... వుండనీ'...రామలింగయ్యగారు యింట్లోకి వెళ్ళారు.

'సరే వుండనీయండి' అంటూ అనుమానంగా చుక్కమ్మవంక చూస్తూ భర్తని అనుసరించింది.

తప్పుపని చేసిన ముద్దాయిలా నించుంది చుక్కమ్మ.

* * *

వణికే కాళ్ళతో ఆగింది చుక్కమ్మ. తిరునాళ్ళ సందడికి చాలా దూరం వచ్చేసింది. మునిసిపల్ దీపాల గుడ్డివెలుగులో ఆమె అనుకుంటున్నది. 'ఇది నా రెండో రాత్రి. నన్ను నమ్ముకున్న వాళ్ళని వదులుకున్నందుకు తగిన శాస్తి జరిగింది.' తనని తనే దూషించుకుంది.

'పిల్లా వస్తావా?'

వెనక్కి తిరిగింది చురుగ్గా. గళ్ళ లుంగీ. ఎర్ర బనీను. మొహం వికృతంగా వుంది. త్రాగి వున్నాడు. తూలుతున్నాడు. గాలిలో లేత చిగురుటాకులా వణికింది.

'ఏందిరా కూస్తవు దొంగవెధవ—' అంది బిగ్గరగా.

'పిట్టకూత బాగుందే—' అంటూ ఆమె చెయ్యి పట్టుకోబోయాడు. చుక్కమ్మ తిరునాళ్ళకేసి పరిగెత్తినంత పనిచేసింది. అతను అరుస్తున్నాడు '-రేయ్ మల్లయ్యా, రెడ్డి...రండిరా... పిల్ల పారిపోతున్నది పట్టుకోవాలి' చుక్కమ్మ గబగబా నడుస్తున్నది. జాతర దగ్గరికి వచ్చేసింది. కాని ఆమెను కొంతమంది వెంటాడుతునే వున్నారు.

* * *

రామలింగయ్యగారు, పార్వతమ్మ యింట్లోకి వెళ్ళగానే ఉదాసీనంగా బాదం చెట్టునీడలో కూచుంది. యింటికి తిరిగి వెళ్ళాలంటే అభిమానం ఆమెకి అడ్డువస్తున్నది. ఏదో విధంగా పట్నంలోనే కాలక్షేపం చేయాలనుకుంది. సాయంకాలం అంట్లు తోమింది. ఆ రోజు రాత్రి ఆ చెట్టునీడలోనే మైమరిచి నిద్రపోయింది. తెల్లవారింది. రామలింగయ్యగారు కంపెనీకి బయలుదేరుతున్నారు. చీరె బాగా మాసిందని, పార్వతమ్మగారు తన తెల్లని పాత చీరె యిచ్చింది. రామలింగయ్యగారు చుక్కమ్మకి కంపెనీలో కూలిపని యిప్పించాడు. సాయంత్రం

యింటికి వెళ్తున్నది చుక్కమ్మ వాంటి లిగా. కాని ఆమెలో గత రోజున్న భయం, ఆందోళన లేదు. ధైర్యంగా, హుషారుగా నడుస్తున్నది. తనకి రోజూ మూడు రూపాయలు వస్తాయి. తండ్రి లాంటి రామలింగయ్యగారు ఆదుకున్నారు మాకాలమ్మకి జాబు రాయాలి. ఆమె ఏదో ఏదో ఆలోచిస్తున్నది.

'తెల్ల చీరె కట్టుకున్న దెవరికోసమో— మల్లెపూలు పెట్టుకున్న దెవరికోసమో—' అని సన్నగా పాట; వెకిలి నవ్వులు విన బడ్డాయి చుక్కమ్మకి. అది నడిగోడ్డు. జనసంచారం బాగానేవుంది. కాని ఎవరి వారి వారిది. ఎవరి స్వార్థం వారిది. చుక్కమ్మ చురుగ్గా నడుస్తున్నది. వాళ్ళు బృందగానం చేస్తున్నారు. క్రోధంగా వెనక్కి తిరిగింది 'నీకోసమే'.

తుపాకీ మోతకి చెదిరిపోయిన కాకుల్లా ప్రక్కసందులకి కొందరు తప్పు కున్నారు. కాని ఒకే ఒకడు ఎత్తు పళ్ళు తలవాడు కళ్ళల్లో జారుతున్నవాడుకి గొంట్లపాంటు, స్లాకు, ధరించిన టి.బి. పేషెంటు లాంటివాడు పళ్ళు యికిలిస్తూ వింటున్నాడు.

'ఎక్కడికి పోదాం' అంది చుక్కమ్మ ఆమె చూపుల్లో నిప్పులు కురిశాయి. 'ఎక్కడికా...ఎక్కడికా—' ప్రెడీస్ లేని వాడు గునిశాడు. ఆమె చూపులకి ఎక్కడ భస్మమై పోతామో అని వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

చిన్నగా నవ్వుకుంది చుక్కమ్మ.

గాలిలో స్వేచ్ఛగా ఎగిరే పావురం వంక గర్వంగా చూస్తూ నడుస్తున్నది. చుక్కమ్మ ఎంతో కష్టపడి యింటికి వెళ్ళింది కానీ, కంపెనీ పనికి రెట్టింపు పని యింటి దగ్గరవుంది. తిన్న కంచాలూ, అంట్లూ, తోమి వంటింటి వరండాలో పడుకుంది. కాని ఆమెకి నిద్ర రావడం లేదు. మగతగా పడుకుంది. బాదంచెట్టు దగ్గర అలికిడయింది కొంచెం తల పైకెత్తి చూసింది. రామలింగయ్య గారు చెయ్యి ఊపి పిలుస్తున్నారు. అనా లోచితంగా లేచి అంది, 'ఏమిటండి బాబు గారూ?'

'ఏం లేదే కొంచం తలనెప్పిగావుంది—' కొంగలా నెమ్మదిగా అంటూ వంటింటి దగ్గరికి వస్తున్నారు. గత జీవితపు అను భవం ఆమెకి ఏదో తెలిని. భయం కలి గిస్తున్నది. కాని పిచ్చి ధైర్యంతో నించుంది, 'ఇది అడవి కాదు. ఊరు. పెద్దపెద్ద మేడలు, పోలీసులు వున్నారు. ఫరవాలేదు, అనుకుంది. కాని ఆయనవేసే ప్రతి అడుగు తనమీదే వేస్తున్నట్లు బాధపడింది. ఆయన స్టూల్ మీద కూచు న్నాడు' అమ్మగారికి రక్తపోటు. జబ్బు మనిషి. నిద్రమాత్రలు వేసుకుంది. ఆరు గంటలకి కాని లేవదు' అన్నారాయన. ఆ ఉపోద్ఘాతం ఎందుకో చుక్కమ్మకి తెలుసు.

'పరిగి లేదు. పైగా వెన్నెల ఒకటి' ఆయన బట్టతల వెన్నెల వెలుగులో విచి త్రంగా మెరుస్తున్నది.

మౌనంగా నించుంది చుక్కమ్మ.

'కంపెనీ కూలి పని కష్టంగా వుందా?'

'లేదు బాబుగారూ.'

'అయినా నీలాంటివారు చేసేపని కాదు అది' కొంచెం ముందుకి వొంగాడు.

'తిరునాళ్ళకి వెళ్ళావా?' అంటూ లేచి నుంచున్నారు. ఆయనదగ్గర పాచి వాసన. భరించలేని దుర్గంధం.

'లేదు బాబుగారూ' కొంచం వెనక్కి వెళ్ళింది.

'ఎందుకలా వెనక్కి వెళతావు...రా...' విషపు నవ్వు.

కరెంట్ షాకు తగిలినట్లు త్రుళ్ళి పడబోయింది. తిరునాళ్ళలో టపాసులు ప్రేలుస్తున్నారు. వాటి చప్పుళ్ళవల్ల కాదు. రామలింగయ్యగారి చెయ్యి ఆమె భుజంమీద పాములా పాకుతున్నది.

'బాబుగారూ ... తండ్రిలాంటివారు... నన్ను...నన్ను...' ఆమెకి మాటలు రావడం లేదు.

'రా...ఎందుకలా వెనక్కి జరుగుతావ్? రామలింగయ్యదగ్గరకి వచ్చిన వాళ్ళు ఎవరూ చెడిపోరు ... నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాను—' ఆయన ముందుకి వస్తున్నారు.


వెనక్కి జరుగుతోంది చుక్కమ్మ.

'నన్ను తప్పించుకుని పోలేవు...రా' అంటూ రెండు చేతులతో ఆమెని బంధించసాగరు.

ఆమె వెనక్కి జరగలేకపోయింది. గోడ దగ్గర పచ్చడి బండ ఆమెచేతికి తగిలింది.

* * *

రథం ముందుకి సాగింది. జనం తోసు కుంటున్నారు. కెవ్వున కేక వేసింది చుక్కమ్మ. బలంగా క్రూరంగా, తనని బంధించాలని ప్రయత్నిస్తున్న కబంధ హస్తాలనుండి మెరుపులా తప్పించుకుంటూ ఊపిరి పీలుస్తున్నది. మడి గుండంలో చిక్కుకున్నట్లు, ఒడ్డుమీది చేపలా గిల గిలా తన్నుకుంటున్నది. రంగారావు అతని బృందం, ముసలి రామలింగయ



గారు ఆయన కిరాయి అనుచరులు, బాబ్బ వాళ్లు గుర్రాపొ, స్పెషల్ లేని ఎల్లమ్మం తయ్య మధ్య రబ్బరు బంతిలా నలిగి పోయిన చుక్కమ్మకి మాట రావటం లేదు. ఆమెకి కళ్లు తిరిగిపోతున్నాయి. స్పృహ తప్పి పోతున్నది.

అది అడవి కాదు. నాగరికతకి కేంద్రమైన నగరం. ఇక్కడ మనుష్యుల్ని రక్షించడానికి వైద్యశాలలు ఉన్నాయి. అన్యాయాన్ని శిక్షించడానికి న్యాయస్థానాలున్నాయి. మనిషిలో జ్ఞాన శక్తిని వికసింప చెయ్యడానికి విద్యాశాలలున్నాయి. సత్యాన్ని ధర్మాన్ని సంరక్షించడానికి (విధి ష్కారం చేసిన) సేవా సంఘాలున్నాయి. కాని మనిషిని మనిషి అనుసరిస్తున్నాడు. ఇది అడవిని సర్వనాశనం చేసి నిర్మించిన నాగరికత నగరం!

* * *

ఆమెలో చలనం లేదు. ఆమె బాధు అస్పష్టంగా వుంది. వ్యాపించి వున్న ఆ విశాల నేత్రాలనుండి కన్నీటి ధారలు జారి కలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఆమె యువ్వనపు శరీరపు వంపులు మెర్క్యురీ దీపపు కాంతిలో మెరుస్తూనే వున్నాయి.

ఆహ్లాదంగా కళ్లు విప్పింది చుక్కమ్మ.

పెంటయ్యా, నూకాలమ్మ, తెల్లని దుస్తులలో నర్సు — దేవతల్లా కనబడ్డారు. వాళ్లని చూడగానే భయంగా కళ్లు మూసుకుంది.

# అడవి


'పిచ్చితల్లీ, ఎందుకు భయపడతావ్? నేనేనమ్మా' అంటూ ప్రేమగా జుత్తు నిమిరింది నూకాలమ్మ.

'తిరునాళ్ళ గాలి వంటే వచ్చం టూనా? రేపు రోజులు ముందుగా వెళ్దాం? మా ఈ పట్టణం నిన్న ఉదయం నుండి ఎంత కంగారుపడ్డాము.' ఆర్ద్ర స్వరంతో ఆమె అంటున్నది. వెక్కి వెక్కి ఏడుస్తున్నది చుక్కమ్మ.

'ఊరుకో చుక్కమ్మా...ఏడవకు ...ఆ దొంగ వెధవల్ని మన పిల్లలంగారూ వాళ్ల స్నేహితులు బాగా చితకపొడిచారు. పోలీసులకి కూడా అప్పచెప్పారు.' పెంటయ్య ప్రేమగా చుక్కమ్మ కన్నీరు తుడుస్తున్నాడు.

ఒక విశ్వవ మందహాసం చేసింది. కాని వెంటనే ఉలిక్కిపడింది. దూరంగా తెల్లని గోడ ప్రక్కన బంగారావు అతని దుష్ట చతుష్టయం, రామలింగయ్యగారు ఆయన కిరాయి అనుచరులు నిలబడ్డారు. చుక్కమ్మ చూపులు ప్రశ్నలై తిరిగాయి. పల్లెగా చిన్న గుర్రపుసుగులా పెంటయ్య ఆ చిన్న చిన్న కన్నుల్లో ఏదో తెలియని బాధ కలిగిన దుగ్ధ ప్రేమ. నిర్లిప్తంగా నిట్టూర్చింది.

'సమయానికి ధర్మప్రభువులు రామలింగయ్యగారు నిన్ని ఆసుపత్రిలో చేర్పించారు. లేకపోతే నువ్వు నాకు దక్కేదానివి




కావు' నూకాలమ్మ రామలింగయ్యగారికి కృతజ్ఞత తెలుపుకుంటున్నది.

'ఆఁ నాదేముంది. అంతా భగవదేచ్ఛ. ఆ సమయానికి నేనక్కడున్నాను. మీరు అప్పుడే వచ్చారు. అక్కడకి అంతా పైవాడి దయ.' రామలింగయ్యగారు ఏదో అంటున్నారు. కాని చుక్కమ్మ తనలోతాను గొణుక్కుంటున్నది.

'...పిచ్చి అమ్మా! నీకేం తెలియదమ్మా. ఈ రామలింగయ్యగారి ఇంటిదగ్గరనుండి బయటపడటానికి ఎంతో కష్టపడ్డాను. ఆ ముగ్గురూ వేసుకుని ముష్కున్నాము. పిచ్చితల్లి భగవంతుని స్మరించి వెళ్ళాలని తిరునాళ్ళకి వచ్చాను. అక్కడ చూసిన వెలుతురు. ఆనందం. సంతోషం. కాని అది కృత్రిమం, తాత్కాలికం! అని తెలుసుకున్నాను, ఈ మానవరూప వన్య మృగాలు నన్ను కబళించాలని ప్రయత్నించాయి. నువ్వు కొంచెం ఆలస్యంగా వచ్చి వుంటే నా శవాన్ని చూసేదానివి'

'ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు. డాక్టరుగారు నిన్ను బాగా విశ్రాంతి తీసుకోమన్నా' ప్రేమ పూరితంగా అంది నూకాలమ్మ.

'నీకు చెప్పకుండా వచ్చినందుకు నన్ను క్షమించమ్మా' సజల నయనాలతో అర్థించింది చుక్కమ్మ.

'పిచ్చిపిల్లా' అంటూ ఆర్ద్ర నయనాలతో ప్రేమగా చూసింది నూకాలమ్మ.

'పట్నంలో వుండాలని అంతగా మోజుగా వుంటే యిక్కడే వుందాం. ఆ అడవిలో ఏముంది? యిక్కడ కూలి బాగా దొరుకుతుంది.' అన్నాడు పెంటయ్య.

'వద్దు. వద్దు. యిక్కడ వద్దు యిక్కడ వుండలేము' భయంతో వణికి పోతున్నది చుక్కమ్మ.

'ఎందుకే అలా భయపడి పోతున్నావ్? యిది అడవికాదు. యిక్కడ అన్నీ దొరుకు తాయి.'

'వద్దు...వద్దు...మన వూరికి వెళ్ళి పోదాం వెళ్ళిపోదాం.'

'ఏం ఎందుకని?'

భీతి పొందిన హరిణ నేత్రాలతో, తెల్లని గోడవైపు చూసింది చుక్కమ్మ. ●